Amara Raja Batteries and Vinuthna Fertilizers companies organized job mela in government degree college from 10.00 AM to 05:00 PM on 17-08-2022. Sri G.Srinivasulu ,HR ,Amara Raja Batteries and Sri B.Ayyaswamy,BM,Vinuthna Fertilizers were conducted jobmela. 100 above unemployed aspirants attended for jobmela. From them, 24 candidates got selected.

# 17న ఉద్యోగమేళా

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 17న అమరరాజా సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా. మాధురి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 250 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.




**పత్తికొండలో ఈనెల 17న జాబ్ మేళా**

నిరుద్యోగులకు పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మాధురి తెలిపారు. పది, ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ అర్హత కలిగిన యువతీ యువకులకు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అండ్ అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తిరుపతి, వినూత్న ఫర్టిలైజర్స్ కర్నూల్ వారు ఉదయం 9 గంటల నుండి జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు.

7:27 AM

## పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మాధురి**

పత్తికొండ . ఆగస్టు 13 సీమ రత్నం న్యూస్ : నిరుద్యోగ యువతీ యువకుల కోసం పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 17వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మాధురి తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ డిప్లమో డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అండ్ అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తిరుపతి , మరియు వినూత్న ఫర్టిలైజర్స్



కర్నూల్, వారు బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలియచేశారు. పత్తికొండ పరిసర ప్రాంతంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. దాదాపుగా 250 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. జాబ్ మేళా గుహాజర్ అయ్యే అభ్యర్థులు విద్యా అర్హత పత్రాలను మరియు ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తమ వెంట తెచ్చుకోవాలని మరిన్ని వివరాల కోసం జేకేసి కోఆర్డినేటర్ పి సూర్యచంద్ర ( 8555984996 ) గారిని సంప్రదించగలరని తెలియచేశారు..

## ఈనెల 17న జాబ్ మేళా

ప్రజాశక్తి -పత్తికొండ

నిరుద్యోగ యువతీ యువకుల కోసం పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 17న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మాధురి అన్నారు. శనివారం పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మాధురి మాట్లాడుతూ 10 తరగతి ఇంటర్మీడియట్, ఐటిఐ డిప్లమో, డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అండ్ అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తిరుపతి , వినూత్న ఫర్టిలైజర్స్ కర్నూల్, వారు బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలిపారు. . పత్తికొండ పరిసర ప్రాంతంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. దాదాపుగా 250 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జాబ్ మేళా గుహాజర్ అయ్యే అభ్యర్థులు విద్యా అర్హత పత్రాలను , ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తమ వెంట తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం జెకెసి కోఆర్డినేటర్ పి సూర్యచంద్ర ( 8555984996 )ను సంప్రదించాలన్నారు.

## పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

పత్తికొండ : ఆగస్టు 13 (మా వాడు)) నిరుద్యోగ యువతీ యువకుల కోసం పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 17వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మాధురి తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ డిప్లమో డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అండ్ అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తిరుపతి , మరియు వినూత్న ఫర్టిలైజర్స్ కర్నూల్, వారు బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని తెలియచేశారు. పత్తికొండ పరిసర ప్రాంతంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. దాదాపుగా 250 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. జాబ్ మేళా కు హాజరు అయ్యే అభ్యర్థులు విద్యా అర్హత పత్రాలను మరియు ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తమ వెంట తెచ్చుకోవాలని మరిన్ని వివరాల కోసం జేకేసి కోఆర్డినేటర్ పి సూర్యచంద్ర ( 8555984996 ) ని సంప్రదించగలరని తెలియచేశారు.


GOVERNMENT DEGREE COLLEGE
Pattikonda, Kurnool Dist.
JKC
JOB


GOVERNMENT DEGREE COLLEGE
Pattikonda, Kurnool Dist.
JAWAHAR KNOWLEDGE CENTRE
JOB MELA


GOVERNMENT DEGREE COLLEGE
Pattikonda, Kurnool Dist.
JKC
JAWAHAR KNOWLEDGE CENTRE
JOB MELA






GOVERNMENT DEGREE COLLEGE
Pattikonda, Kurnool Dist.
JKC


GOVERNMENT DEGREE COLLEGE
Pattikonda, Kurnool Dist.
JKC JAWAHAR KNOWLEDGE CENTRE
JOB MELA


PRINCIPAL CHAMBER

# జాబ్‌మేళాకు విశేష స్పందన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

పత్తికొండ, మేజర్‌న్యూస్ : పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన జాబ్‌మేళాలలో 24 మంది యువతి యువకులకు ఉద్యోగాలు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి తెలిపారు. అమర్‌రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్, వినూత్న ఫర్టిలైజర్స్ వారు కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని అన్నారు. 130 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా 40 మంది అర్హత సాధించగా, వారిలో 24 మంది ఎంపికైనట్లు కళాశాల జేకేసీ కోఆర్డినేటర్ సూర్యచంద్ర తెలిపారు. కార్యక్రమంలో అమర్‌రాజ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, వినూత్న ఫర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీ హెచ్‌ఆర్ సీనియర్ డివిజన్ సేల్స్ మేనేజర్ అయ్యస్వామి, మధు తదితరులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పత్తికొండ లాంటి వెనుకబడిన ప్రాంతంలో జాబ్‌మేళా నిర్వహించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ సంస్థల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సోమశేఖర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఉస్మాన్ అహమ్మద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు కొలువులు

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రెండు కంపెనీలు నిర్వహించిన జాబ్‌మేళాకు 130మంది విద్యార్థులు హాజరు కాగా.. 24మంది ఉద్యోగాలు పొందారని ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి, కళాశాల జేకేసీ కో-ఆర్డినేటర్ సూర్యచంద్ర పేర్కొన్నారు. అమరరాజా నైపుణ్యాభివృద్ధి సంస్థ శిక్షకుడు శ్రీనివాసులు, వినూత్న ఫర్టిలైజర్సు కంపెనీ డివిజనల్ సేల్స్ మేనేజరు అయ్యప్ప స్వామి ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ సోమశేఖర్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఉస్మాన్ అహ్మాద్, వెంకటసుబ్బయ్య, రామకృష్ణ, మద్రిస్వామి అభిలాష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



జాబ్‌మేళాలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి, కంపెనీల ప్రతినిధులు